# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 291 | హైదరాబాద్ | సోమవారం | 13- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


### నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు

# విద్యాసాగర్ రావు

- మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ ఉనిక పుస్తకావిష్కరణ
- ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు విద్యాసాగర్ రావు ప్రస్థానం
- కొన్నిసార్లు అధికార, విపక్షాలు కలిసి పనిచేయాల్సి ఉంటుందని వెల్లడి
- ఎన్టీఆర్ సాంస్కృతిక జాతీయ వాదం ఉన్న నేత అని కితాబు

2లో




# మంత్రుల సమీక్షలో రచ్చ...

### - ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట

- కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో మంత్రుల సమీక్ష
- హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు
- ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి
- కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు

**కరీంనగర్ జనవరి 12(ప్రజాక్షేత్రం):**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రుల సమీక్ష రసాభాస అయింది. మంత్రుల సమక్షంలోనే ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సంజయ్ కొట్టుకోబోయారు. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇతర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇదే అంశాన్ని మిగతా 2లో..



### కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే తప్ప

# చేతల ప్రభుత్వం కాదు

- అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది
- పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ క్షమించదు
- అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం చెందిన ఆ పార్టీలో పోచారం ఎందుకు చేరారో చెప్పాలి?
- బాన్సువాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ జనవరి 12(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదనీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 12 వేలకు తగ్గించడానికి తీవ్రంగా ఆక్షేపించారు. రైతుల కోసం కేసిఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ మిగతా 2లో..

### దగ్గుబాటి కుటుంబంపై

# కేసు నమోదు...

- ఏ2గా విక్టరీ వెంకటేశ్
- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు

2లో



### పండుగపూట మంత్రి పొంగులేటికి

# తప్పిన పెను ప్రమాదం

**ప్రజాక్షేత్రం వెబ్‌డెస్క్:**

సంక్రాంతి పండుగ వేళ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుండి ఖమ్మం వైపునకు వస్తుండగా.. ఆయన ప్రయాణిస్తున్న కారు రెండు టైర్లు ఒకేసారి పేలాయి. దీంతో కారు కంట్రోల్ తప్పింది. ఈ సమయంలో డ్రైవర్ చాకచక్యంతో వ్యవహరించడంతో పెను ముప్పు



తప్పింది. ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం వద్ద ఈ ఘటన మిగతా 2లో..

# చైనా మాంజాతో బాలుడికి గాయాలు

- చేతి వేలుకు తగలడంతో ఆసుపత్రికి తరలింపు
- తాండూరు పట్టణంలో ఘటన

**తాండూరు, జనవరి 12(ప్రజాక్షేత్రం) :**

చైనా మాంజా చాలా డేంజర్ అని అవగాహన కల్పిస్తున్నా కొందరు పట్టించుకోవడం లేదు.




తాండూరు పట్టణంలో ఓ బాలుడు చైనా మాంజా వల్ల గాయాలపాలు మిగతా 2లో...

### పరిగి ఎమ్మార్వోను

# బ్లాక్ మెయిల్

- పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది
- ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటున్న భూమిలేని పేద రైతులకు పట్టాలు ఇవ్వాలి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సిపిఐ నాయకులు బి మల్లేష్ , వెంకటేష్

2లో



REPORT OF THE MANDAL REVENUE INSPECTOR, PARGI MANDAL.

Date:05.07.2024

To,
The Station House Officer,
Pargi.
Vikarabad Dist.

**Sub**: Ceiling Land - Vikarabad Dist - Pargi (M) Mittakudur Village- Sy.No 25, 26 - Encroachment of villagers - Requested to take necessary action - Reg.

&&&&&&

I invite kind attention to the subject cited, and submit that, I along with Mandal Surveyor and respected Tahsildar, Pargi have been proceeded to Mittakudur Village of Pargi Mandal in Sy.No. 25 & 26.

Further, it is to submit inform that, there is a court case in respect of Sy.No.'s 12, 19, 23, 25/1, 28, 30, 152, 154, 163, 175, 184, 185, 232, 233, , 422, 13, 21/1,22, 26/1, 27, 29, 80, 151, 153, 173, 180 and which is under possession of Revenue Divisional Officer, Vikarabad.

In this regard, it is to submit that, some of the villagers are encroaching the Sy.No 25 & 26 which is under the ceiling and under court case.

**The below mentioned individuals are encroaching the land :**

| Sl. No. | Name of the Individual | Father Name | Village | Remarks |
|---|---|---|---|---|
| 1. | Madharam Venkataiah | Pentaiah | Mittakudur | The Tahsildar Vide. B/651/2018,Dt; 15-06-2018. had issued Possession and proposals sent to RDO, Vikarabad, duly recommending for getting assigned land under Lavoni rules. |
| 2. | Madharam Pentaiah | Pentaiah | Mittakudur | |
| 3. | Dudekula Nazeer | Gudu Sabh | Mittakudur | |
| 4. | Byagari Mallesh | Ram Chendraiah | Mittakudur | |
| 5. | Parigi Yadaiah | Anthaiah | Mittakudur | |
| 6. | Nagaram Ramchendraiah | Anthaiah | Mittakudur | |
| 7. | Madharam Mallesh | Ananthaiah | Mittakudur | |
| 8. | Madharam Venkataiah | Balaiah | Mittakudur | |

In view of the above, you are requested to look into the matter and take further necessary action in the matter.

Yours faithfully

Mandal Revenue Inspector
Pargi Mandal

POLICE STATION HOUSE PARGI

Mandal Revenue Inspector
Pargi Mandal,
Vikarabad Dist. T.S.

# మాజీ ఎంపీ మంద జగన్నాథం కన్నుమూత

**హైదరాబాద్, జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం కన్నుమూశారు. ఆయన వయస్సు 73 ఏళ్లు . గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతోన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 1996లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీలో మందా జగన్నాథం చేరారు. అనంతరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచారు. ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుసగా జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు.. 1996, 1999, 2004, 2009 ఆయన ఎంపీగా విజయం సాధించారు. అయితే 2009లో ఆయన టీడీపీ వీడి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆయన ఎంపీగా అదే స్థానం నుంచి గెలుపొందారు.ఇక 2014లో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలు.. అంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. మిగతా 2లో...



ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

సోమవారం 13 జనవరి 2025

# పెద్దేముల్ వైన్స్‌లో రెండోసారి చోరీ

- మూడు వేల నగదుతో పాటు మద్యం బాటిళ్లు, నగదు అపహరణ
- సుమారు రూ.3 వేల వరకు నష్టం జరిగిందని.. వైన్స్ నిర్వాహకులు వెల్లడి
- వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న మండల వాసులు
- బలమైన నిఘా ఏర్పాటు చేయాలని మండల ప్రజల డిమాండ్




**పెద్దేముల్ జనవరి 12(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ వైన్స్ లో గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్ పగలగొట్టి చోరికి పాల్పడ్డ ఘటన శనివారం మధ్య రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శుక్రవారం ఉదయం 11 గంటలకు యధావిధిగా వైన్స్ ఓపెన్ చేసి రాత్రి 10 గంటలకు బందు చేసి వెళ్లారు. ఈ క్రమంలో శనివారం మధ్య రాత్రి 2 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు




వైన్స్ షాపు షెటర్ పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. ఈ క్రమంలో వైన్ షాప్ లోని కొన్ని మద్యం బాటిలను, నగదు రూపాయలు రెండు నుంచి మూడు వేలు అపహరించినట్లు వారు తెలిపారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఇదిలా ఉంటే పెద్దేముల్ మండలంలో తరచుగా దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. సమయ సందర్భం లేకుండా ఏ క్షణంలో ఎక్కడ ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బలమైన నిగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## త్వరలోనే కేసులను ఛేదిస్తాం..

### - ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడి




శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ వైన్స్‌లో జరిగిన మద్యం, నగదు దొంగతనం, దాంతోపాటు ఒక బైకు, మారేపల్లిలోని టెంపుల్లో హుండి దొంగతనం.. చేసిన దుండగులపైన కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాము. అదేవిధంగా గతంలో మండల కేంద్రంలోని రుద్రారంలో జరిగిన ఓ ఇంటి దొంగతనం కేసు, అన్నిం టిని త్వరలో నే చేదిస్తామని ఆయన అన్నారు. ఈ క్రమంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో నిఘా నేత్రాల ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## మంత్రుల సమీక్షలో రచ్చ...

మెదటిపేజీ తరువాయి

కౌశిక్ రెడ్డి నేటి మంత్రుల సమీక్షలో ప్రస్తావించారు. నువ్వు ఏ పార్టీ తరఫున గెలిచావు ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లావు... అసలు నీ పార్టీ ఏది అంటూ కౌశిక్ రెడ్డి... సంజయ్ పై మండిపడ్డారు. దాంతో, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం నెలకొంది. ఇరువురు నేతలు పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరినొకరు నెట్టుకునే వరకు వెళ్లింది. దాంతో అక్కడున్న నేతలు కౌశిక్ రెడ్డిని నిలువరించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సమీక్ష నుంచి బయటికి తీసుకెళ్లారు.

## చైనా మాంజాతో బాలుడికి గాయాలు

మెదటిపేజీ తరువాయి

అయ్యాడు. ఈ సంఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన శెట్టి చారు కుమారుడు వివేక్ సంక్రాంతి సెలవులు కావడంతో ఇంటిపైనా గాలి పటాలను ఎగురవేస్తున్నాడు. గాలి పటాలు ఎగురవేసేందుకు చైనా మాంజా వాడారు. గాలి పటాలు ఎగురవేసే క్రమంలో చైనా మాంజా చేతి వేలును కోసేసింది. తీవ్ర రక్త స్రావం కావడంతో గమనించిన కుటుంబీకులు వెంటనే తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు చికిత్స అందించారు. రక్తగాయలతో బాలుడు చికిత్స పొందుతున్నాడు. అయితే బాలుడి తండ్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, చైనా మాంజాలతో పిల్లలు గాయాలు పాలు కాకుండా దృష్టిసారించాలని సూచించాడు.

### పండుగపూట మంత్రి పొంగులేటికి

## తప్పిన పెను ప్రమాదం

మెదటిపేజీ తరువాయి

చోటుచేసుకుంది. మంత్రి పొంగులేటికి ఏం జరుగకపోవడంలో ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నారు. ఆయనతో కారులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్

**నాంపల్లి,జనవరి 12(ప్రజాక్షేత్రం):**



తుంగపాడు గ్రామానికి చెందిన పాల కుర్ల వెంకటయ్య భార్య పాల కుర్ల వెంకటమ్మ హార్ట్ ఎటాక్‌తో మరణిం చారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ దండిగ అలివేలు నర్సింహా యాదవ్ రూ.5000 మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

## పరిగి ఎమ్మార్వోను బ్లాక్ మెయిల్

**పరిగి, జనవరి 12(ప్రజాక్షేత్రం):**

పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామం ప్రభుత్వ సీలింగ్ భూమిలో 10 ఎకరాల భూమిలో సిపిఎం నాయకుడు సాగు చేసుకుంటున్నాడు. అదే భూమిలో మరో 10 ఎకరాలలో ఐదు మంది భూమిలేని నిరుపేదలు సాగు చేసుకుంటున్నారు. వీళ్ళందరికీ కూడా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని పోరాటం చేయాల్సింది పోయి వాళ్ల మీద ఎలాంటి హక్కు పత్రాలు లేకుండా భూమిని ఆక్రమిస్తున్నారని ఆ ఐదు మంది రైతుల మీద కేసులు నమోదు చేయాలని ఎమ్మార్వో మీద ఒత్తిడి చేసి కేసులు చేయమని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు మరి మిగతా పది ఎకరాలు సాగు చేసుకుంటున్నా సిపిఎం నాయకుడి మీద చర్య లేవని పేద రైతులు ప్రశ్నించడంతో సిపిఎం నాయకుడు మరియు వాళ్ళ అన్న తో పాటు మరో వ్యక్తి పైన కేసు నమోదు అయింది. ఇక్కడ ఐదు మంది పేద రైతులను బైండ్ ఓవర్ చేయడం జరిగింది. కానీ సిపిఎం నాయకుడు మరియు వాళ్ళ అన్న, మరో వ్యక్తిని బైండ్ ఓవర్ చేయలేదు. ప్రస్తుతం సిపిఎం ఆందోళన కు కారణం ఆ ఐదు మంది రైతుల మీద తల రెండు లక్షల రూపాయల ఫైన్ వేయమని ఎమ్మార్వోను ఒత్తిడి చేస్తున్న సిపిఎం నాయకులు దానికి వాళ్ల మీద చేస్తున్నప్పుడు నీ మీద కూడా చేయాలి కదా పేదల మీద ఎందుకు నీ ప్రతాపం అని ఎమ్మార్వో ప్రశ్నించారు.

దానికి ఇప్పుడు వాళ్లను బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తే జీవితంలో మళ్ళీ వాళ్ళు ఆ భూముల జోలికి రారు కాబట్టి ఇంకా పది ఎకరాలు నేనొక్కడినే సాగు చేసుకోవచ్చు అనే దురుద్దేశంతో ఐదు మంది రైతులను బైండ్ ఓవర్ చేసి వాళ్ల మీద వాళ్ళ తాకతుకు మించి ఫైన్ వేయనందు కు తన అనుచర వర్గాన్ని కొంతమందిని రెచ్చగొట్టి ఎమ్మార్వో మీద కార్యక్రమాలు చేస్తున్న సిపిఎం నాయకుల నిర్వాకం ఇది అసలు మిగతా రైతులు అందర్నీ కూడా కలుపుకొని గత 20 సంవత్సరాలుగా సాగులో ఉన్నాము భూమిలేని పేదలం కాబట్టి మాకు పట్టాలు ఇవ్వాలని పోరాడాల్సిన సిపిఎం నాయకులు అందుకు విరుద్ధంగా ఉన్న భూములు గుంజుకోవాలని డిమాండ్ చేస్తూ దానికోసం ఎమ్మార్వో ను బ్లాక్ మెయిల్ చేస్తూ కొట్లాడడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**నిజామాబాద్, జనవరి12(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో మా ఊరి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు గండ్లా రామచందర్ మాట్లాడుతూ భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త,నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడా రు.అలాగే మా ఊరి స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలందరికీ స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు





తెలిపారు. అనంతరం కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు మా ఊరు స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ఆర్థిక సహాయాన్ని ఆదివారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మెడికల్ స్వామి,కార్యదర్శి డాక్టర్ అరుణ్,కోశాధికారి గాండ్ల రమేష్,విడిసి అధ్యక్షులు ముత్యం రెడ్డి గ్రామ ప్రజలు ముక్కెర విజయ్,అబ్బ బాబురావు,టీచర్ శ్రీనివాస్, ఎంపీటీసీ మల్లేష్,సమస్త ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో

## స్వామి వివేకనంద జయంతి వేడుకలు

**చౌటుప్పల్ ,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

స్వామి వివేకానంద జయంతి వేడుకలను త్రినీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య హాజరై ప్రతి ఒక్క విద్యార్థి స్వామి వివేకానంద బోధనలు చదవాలని,స్వామి వివేకానంద అంతర్జాతీయ వేదికల పైన అనర్గళంగా భారతీయ సంస్కృతి,సాంప్రదాయాల గురించి ప్రసంగించేలా ప్రతి ఒక్క విద్యార్థి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల డైరెక్టర్ %ఒ% ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల,విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు,



కౌన్సిలర్లు కాసర్ల మంజుల,కామిశెట్టి శైలజ గుప్తా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే తప్ప

## చేతల ప్రభుత్వం కాదు

మెదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందనీ ఆమె స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం నాడు ఎమ్మెల్సీ కవిత బాన్సువాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనీ, ముఖ్యంగా మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 వేలను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ దిశా నిర్దేశంలో పనిచేస్తున్నాడని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తుందని, గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదనీ ఎత్తి చూపించారు. గురుకులాల్లో తిండి సరిగలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కాగా, రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని, కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని అన్నారు. పదివేల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి వెయ్యి కోట్ల చొప్పున కేసీఆర్ పది వేల కోట్లు ఇచ్చారని, కాంగ్రెస్ పాలనలో ఏడాదికి 1000 కోట్లు పోచారం తీసుకురాగలుగుతారా...? అని ప్రశ్నించారు. ప్రజలకు పనికిరాని పార్టీ మారుడు ఎందుకు...? అని అడిగారు. కొంతమంది నాయకులు పార్టీ మారిన బీఆర్ఎస్ తో ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని, బాన్సువాడతో పాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేద్దామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు.

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు...

**హైదరాబాద్ జనవరి 12(ప్రజాక్షేత్రం):**

డెక్కన్ కిచెన్ హొటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హొటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హొటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హొటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. శనివారం నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో... ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

## నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు విద్యాసాగర్ రావు

**హైదరాబాద్ జనవరి 12(ప్రజాక్షేత్రం):**

మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణలో సభలో ఆసక్తికర ప్రసంగం చేశారు. తాను గవర్నర్ గా వ్యవహరించిన కాలంలో 'ఉనిక' పుస్తకం రాశానని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు తన ప్రస్థానం ఈ పుస్తకంలో పొందుపరిచానని వివరించారు. పాలక పక్షం, విపక్షం రాజకీయాలకు పోకుండా ఎప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని స్పష్టం చేశారు. నేతల్లో సాంస్కృతిక జాతీయ వాదం ఉండాలని అభిలషించారు. నాడు బీజేపీ అగ్రనేత అద్వానీ రథయాత్ర వేళ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారని, అశ్వమేధ యాగం చేస్తున్నారంటూ అద్వానీని మెచ్చుకున్నారని వివరించారు. ఎన్టీఆర్ తన సినిమాల ద్వారా కూడా బీసీ వాదాన్ని సమర్థంగా వినిపించారని కొనియాడారు. ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద బుద్ధ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. అధికార, విపక్షాలు జాతీయ ప్రయోజనాల కోసం అయినా కొన్ని సందర్భాల్లో కలిసిపోవాలని సూచించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ ప్రైవేటు బిల్లు పెడితే, విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆయన మద్దతిచ్చారని, ఆ బిల్లు పాస్ అయిందని విద్యాసాగర్ రావు గుర్తుచేసుకున్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం కన్నుమూత

మెదటిపేజీ తరువాయి

ఆయన కాంగ్రెస్ పార్టీ వీడి.. నాటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)లో చేరారు. అదే సమయంలో అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరగడంతో.. టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నాగర్ కర్నూల్ స్థానం నుంచి బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో మందా జగన్నాథం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. కానీ నాటి కేసీఆర్ ప్రభుత్వం ఆయన సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. అందులోభాగంగా.. 2018లో న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ప్రత్యేక ప్రతినిధిగా నియమించింది. దీంతో ఆయనకు కేబినెట్ హోదా సైతం కేటాయించింది. ఈ పదవి కాలం పూర్తయిన అనంతరం ఆయనకు ఈ పదవిని మరోసారి రెన్యూవల్ సైతం చేసింది. ఇక 2023 ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

గతేడాది డిసెంబర్ చివరి వారంలో మంద జగన్నాథం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతోన్నారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు నిమ్స్‌కు తరలించారు. ఆయన్ని నిమ్స్‌లోని ఆర్ఐసీయూ విభాగంలో ఉంచి వైద్యులు చికిత్స అందించారు. అయితే ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. నాటి నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన.. ఆదివారం సాయంత్రం కన్నుమూశారు. ఇక ఆయన కుమార్తె మంద పల్లవి.. ఎంఎస్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పెద్ద కుమారుడు మంద శ్రీనాథ్. బీటెక్ మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసి.. సోషల్ వర్కర్‌గా కొనసాగుతోన్నారు. చిన్న కుమారుడు మంద విశ్వనాథ్.. ఎంబీబీఎస్ చదవి.. వైద్యుడిగా కొనసాగుతోన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు



**నాంపల్లి,జనవరి 11(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిఫ్ట ఫండ్ ను చేనేత కార్మికులు ఒక వరంలాగా ఉన్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేనేత కార్మికులకు చేనేత భీమా మరియు త్రిఫ్ట ఫండ్ ను ఏర్పాటు చేసి చేనేత కార్మికుల బతుకులు మార్పులు తీసుకురావడం జరిగింది. అందుకు కృతజ్ఞత భావంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి,చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఫ్లెక్సీకి,రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీకి, మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం జరిగింది.అందులో భాగంగా చేనేత కార్మికులు ఎంతో ఆనందంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిఫ్ట్ ఫండ్ మరియు చేనేత భీమా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంతో ఉన్నా రు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగెపు గణేష్ ,పిల్లలమర్రి రంగయ్య , గుర్రం బిక్షమయ్య,గుర్రం శ్రీరాములు,గుర్రం భరతయ్య, గుర్రం గణేష్, %శ్రీ%గుర్రం వెంకటేశ్వర్లు,రుద్ర వెంకటేశ్వర్లు,సంగెపు లక్ష్మణ్ తిరందాస్ వెంకటేష్,సంగెపు మల్లేష్,మరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పల్లె దావకానకు 20000/-రూపాయలు

## విరాళం అందజేసిన షేక్ సద్దాం ఉస్సేన్



**కొండాపూర్,జనవరి 11 (ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలోని పల్లె దవఖానకు కోసం వచ్చే రేగుల క్షేమం కోసం దాత రూ.20,000-/- పెట్టి దవాఖాన ముందు బండలు వేయించారు.గ్రామంలోని పేద ప్రజలు అవస్థలు చూసి మనసున్న వ్యక్తిగా షేక్ సద్దాం హుస్సేన్ తనవంతుగా ఆర్థిక సహాయం చేసి మంచి మనసును చాటుకున్నారు.డాక్టర్ గీతాంజలి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### సంక్రాంతి పండగకు వెళ్లే వారు పోలీసులకు

## సమాచారం ఇవ్వాలి:భీంగల్ ఎస్సై జి.మహేష్

**భీంగల్,జనవరి 11(ప్రజాక్షేత్రం):**




భీంగల్ పట్టణంతోపాటు మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు సంక్రాంతి పండగను పురస్కరించుకుని మీ బంధువుల ఇంటికి,మీ సొంత గ్రామాలకు వెళ్లే వారి కొరకు భీంగల్ ఎస్సై జి మహేష్ శనివారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలపడం జరిగింది.ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మీ ఇంటి నుంచి ఇతర గ్రామాలకు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు,డబ్బులు మీ వెంట తీసుకువెళ్లాలని లేదా మీ బ్యాంకు ఖాతాలో లాకర్లలో భద్రపరచుకోవాలని ఎస్సై మహేష్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర గ్రామాలకు వెళ్ళవలసి ఉంటే పోలీసులతో పాటు ప్రక్క ఇంటి వారికి సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.మీరు ఇతర గ్రామాలకు వెళ్లే ముందు గ్రామాలకు వెళుతున్నట్లుగా పోస్టులు పెట్టవద్దని ఎస్సై సూచించారు.ఇతర గ్రామాలకు వెళ్లే ముందు, మీ ఇంట్లోని ఒక రూములో లైట్ వెలిగించి ఉంచాలి.అలాగే బయట తాళం వేసిన తలుపుల బయట వైపు డోర్ కాటన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే మీ చుట్టుపక్కల అనుమానా నిందితులు తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఏదైనా ఇతర సమస్యల కొరకు 100 ఫోన్ నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎస్సై మహేష్ తెలిపారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**జోగులాంబ గద్వాల,జనవరి 12(ప్రజాక్షేత్రం):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల్ శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,జి వేణుగోపాల్,సత్యారెడ్డి , విక్రమ్ సింహారెడ్డి,మాజీ మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ పూడూరు కృష్ణ, సాయి శ్యామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు గంట రమేష్ కురుమన్న,నాగేంద్ర యాదవ్ ఎన్ టి ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షులు రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి హన్మి రెడ్డి, ఉపాధ్యాయులు రాజశేఖర్ గౌడ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన గ్రామ నాయకులు యువకులు
- స్వామి వివేకనంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం.. జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి.
- నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు
- యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలి
- వివేకానందుడి జీవితం దేశానికి దిక్సూచి.



**పెద్దేముల్ జనవరి 12(ప్రజాక్షేత్రం)**

స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు.. జనగాం, గొట్లపల్లి, తింసన్ పల్లి, గోపాల్ పూర్ ఆయా గ్రామాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా..టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ... వివేకానందుడి విగ్రహానికి, చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుసంపన్నంగా విరచిల్లవలసిన మన దేశం.. బ్రిటిష్ పాలన కబంధహస్తాల్లో నలిగిపోతున్న రోజుల్లో, భారతీయులందరూ నిరాశ నిస్పృహలో బ్రతుకుతున్న రోజుల్లో, సూర్యుడు రూపంలో ఉదయించిన మహనీయుడు స్వామి వివేకానందా అని అన్నారు. వివేకానంద స్వామి ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాలకు..కుల, మత, జాతి, లింగ, బేధాలు లేకుండా.. ప్రతి ఒక్కరికి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా భారతదేశ యువతకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. అంతేకాకుండా ఆయన ఎంతో సమయస్ఫూర్తిని కలిగినటువంటి వ్యక్తి అని, ప్రతి ఒక్కరూ వివేకానంద స్వామి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలను కొనియాడారు. ఈ నేపథ్యంలో నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, సన్మార్గంలో నడవాలని అన్నారు.దేశ సమగ్రతను కాపాడుతూ... ఎల్లవేళలా దేశ సేవకు సిద్ధంగా ఉండాలని సూచించారు. దీనికోసం.. యువత నిత్యం వ్యాయామం చేయాలని, వ్యాయామంతో శారీరక, మానసిక దృఢత్వం చేకూరుతుందని అన్నారు. నేటి యువత గుట్కా సిగరెట్ చెడు అలవాట్ల బారిన పడి జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, శారీరక దృఢత్వం కోసం నిత్యం శ్రమించాలని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలని, వ్యాయామం చేయడం వల్ల శారీరక మానసిక దృఢత్వం చేకూరుతుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాము, మాజీ వార్డ్ మెంబర్ ఫయాజ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై ప్రసాద్,బంగ్లా రఘు, గ్రామ యువకులు నాగరాజ్ గౌడ్, కిరణ్, అశోక్, అరవింద్, చిన్న, నరేష్, గేల్, శివారెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 7,02,500/-రు, సీఎం సహాయక నిధి చేవెళ్ల ప్రజలకి ఓ వరం

- చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సీఎం సహాయక నిధి చెక్కులు లబ్ధిదరులకి పంపిణీ
- రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి
- చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్




**చేవెళ్ల జనవరి 12(ప్రజాక్షేత్రం):**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా ఆదివారం మండలాల కు సంబంధించిన 7,02,500/-రు,సీఎం సహాయక నిధి చెక్కులను వారి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు మాణయ్య, టీపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి, షాబాద్ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చేన్నయ్య, సుభాష్, మల్లేష్ , బందయ్య మండలాల సీనియర్ నాయకులు నందు, బిక్షపతి, బాద్రప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు వేళాయె

**హైదరాబాద్,జనవరి 12(ప్రజాక్షేత్రం):**

ప్రపంచంలోనే అతిపెద్ద హిందు ఉత్సవం మహాకుంభమేళకు వేళయింది, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే మహత్తర సమ్మేళనం సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి.రేపటి నుంచి ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా ప్రారంభమవుతుంది. ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే రైళ్లు,బస్సులు,ఫ్లైట్ బుకింగ్స్ ఫుల్ అయ్యాయి.45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళా కోసం దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తరలివస్తారని భావిస్తున్నారు. కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా ఉంది. కుంభ మేళా పర్వదినాల్లో ఉత్తరప్రదేశ్‌కు రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని యూపీ సీఎం ప్రకటించారు. పన్నెండు పుష్కరాలకు వచ్చే మహాకుంభమేళా కావడంతో అత్యంత వైభవంగా జరపాలని.. భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.కుంభమేళా సందర్భంగా అఘోరాలు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. ప్రయాగరాజ్ వీధుల్లో నాట్యాలు చేస్తూ భక్తులను ఉత్తేజపరుస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు రకరకాల బాబాలు వస్తున్నారు. అందరి కన్నా



ఇక్కడ కనిపిస్తున్న రుద్రాక్ష బాబా హైలైట్‌గా నిలుస్తున్నారు. 11వేల రుద్రాక్షలతో ఆయన అలంకరణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొత్తం 30కేజీల బరువున్న ఈ అలంకారంతోనే రుద్రాక్ష బాబా దర్శనమిస్తారు. ఆయన దగ్గర రుద్రాక్షను తీసుకుంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల నమ్మకం.

# ముదునూరి ఇంట విజేతకు సన్మానం



**ప్రత్తిపాడు,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల బండి పరుగు పందెం పోటీలలో జూనియర్ విభాగంలో మొదటి స్థానం సాధించిన జువ్వల సత్తిబాబును మురళీ రాజు నీవాసంలో విజేత ను అభినందించి రూ. 5000 చెక్కు మరియు దుస్తులతో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులుణమమ ముదునూరి మురళీకృష్ణం రాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముదునూరి సీతా రామరాజు,ఎంపీటీసీ జువ్వల బాబులు,ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాతబాబు,చెకూరి రాంబాబు బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరావు, జువ్వల దొరబాబు, దొడ్డిపట్ల లచ్చరావు తుపాటి బాబ్జి, మర్రి సుబ్బారావు, బొల్లు రాజారావు, గోనగాని రామకృష్ణ, బొల్లు బాబ్జి, బొల్లు సత్తులు, దొడ్డిపట్ల కృష్ణ, గుమ్మిడి రామకృష్ణ, దాడి పుత్రయ, సిద్ధ అప్పలరాజు, కుప్పిన శ్రీను, నరసింహమూర్తి, బొమ్మల రావణ,బొల్లు నల్లబ్బాయి,కేశ వరపు శ్రీను, దామలంక బాబ్జి,గ్రామ పెద్దలు వై ఎస్ ఆర్ సి పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యా





**చిలుకూరు,జనవరి 12(ప్రజాక్షేత్రం):**

చిలుకూరు గ్రామ సమీపంలో లో ఉన్న బ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయంలో,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కల్యాణ మహోత్సవంలో పాల్గోని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ మల్లికార్జున స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ది చెందింది.వేలాది భక్తులు ఈ గొప్ప మహోత్సవంలో పాల్గొని స్వామీ వారి అనుగ్రహం పొంది న నియోజక వర్గంలోని ప్రజలను ఆ దేవుడు చల్లగా చూడాలని అలాగే చేవెళ్ల ప్రాంతం అభివృద్ది జరగాలని కోరుకుంటున్నట్లు అయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్,చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి,మర్పల్లి కృష్ణారెడ్డి,పట్నం రాంరెడ్డి,జిల్లా మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్,జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ రేనట్ల రాజు గౌడ్,సర్ధానగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిల్లపాటి సత్యనారాయణ, మొయినాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మాదాపురం విజయరాజ్, మాజీ సర్పంచ్‌లు చేగూరి రామకృష్ణ గౌడ్,సంగేరి మల్లేష్, చిల్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ గుంగుర్తు హంద్రు, మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్, మొయినాబాద్ మండల కిసాన్ సెల్ అద్యక్షులు బొక్కా వెంకట్ రెడ్డి,చేవెళ్ల నియేజకవర్గం యువజన అధ్యక్షులు మైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
సోమవారం 13 జనవరి 2025

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

## - కుల మతాలకతీతంగా పోటీలు నిర్వహించడం అభినందనీయం
## - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ



**వనపర్తి జనవరి 12(ప్రజాక్షేత్రం):**

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటారని, సరదాల సంక్రాంతిగా కూడా ఈ పండుగను భావిస్తారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి కృప, మూడవ బహుమతి జ్ఞానేశ్వరి లకు అందజేశారు. వీరితోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం జమీర్ (జమ్ము) అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రపంచవ్యాప్తంగా పెద్ద పండుగల జరుపుకుంటారని, పొలాల నుంచి కొత్త ధాన్యం ఇంటికి చేరుకోవడంతో రైతులు ఆనందంగా ఉంటారని చెప్పారు. ప్రకృతిని పూజించడంతోపాటు పశువులను కూడా పూజిస్తారని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రకరకాల ముగ్గులు వేసుకుంటారని, గాలిపటాలు, గొబ్బిళ్ళు, హరిదాసులతో సందడిగా మారుతుందని ఆయన వివరించారు. ఐకమత్యంగా ఉండేందుకు కుల మతాలకతీతంగా ముగ్గులు పోటీలు ఈ కాలనీలో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. సీనియర్ నేత సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి పండుగను కలిసి చేసుకోవాలని, ఐక్యమత్యంగా ఉంటేనే మనకు సగం బలం అని చెప్పారు. కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. డబుల్ బెడ్రూం కాలనీ పేరును ఆదర్శ్ నగర్ కాలనీగా మార్చాలని కోరారు. జమీర్ మాట్లాడుతూ కాలనీలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని, అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండేందుకే ఇటువంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతుల కోసం సహకరించిన దాతలకు కాలనీవాసుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, బలరాం వెంకటేష్, జర్నలిస్ట్ నిరంజన్, గన్నోజు రవికుమార్ చారి, విష్ణుసాగర్, సురేందర్ బాబు, అన్వర్, సాయిలీల, ఖాజా అజ్జు, మోనాచారి, గోపాలకృష్ణ, నరేందర్, వినోద్ చారి, న్యాయ నిర్ణేతలుగా ఏ.లక్ష్మి, బుచ్చమ్మ, సునీత, నారాయణమ్మ, కవిత, రేణుక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ సంక్రాంతి సంబరాలు

- డైరెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంబరాలు



**చేవెళ్ల, జనవరి 12(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గోపూజలు చేయడం, భోగి మంటలు వేయడంతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చక్కెర పొంగలి చేసే పోటీలు, ఎడ్లబండ్ల రైడ్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులు పతంగులు ఎగరేస్తూ సందడిగా గడిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్లు అప్పల నాయుడు, బి స్వరూప్ రెడ్డి, నాగరాజు, బచ్చు శ్రీనివాస్, వీరబొమ్మ శ్రీనివాస్, వినోద్ సేథ్, ఎం బంగారయ్య పిల్లలకు, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలు భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గొప్ప తనాన్ని తెలియజెప్పాలన్నారు. వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన విద్యార్థులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా. అరుణ్ మోనీ పి స్నేహలత నేతృత్వంలో స్టాఫ్ సెక్రటరీలు కునా బెహ్రా, శ్రీమతి కె సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**వికారాబాద్, జనవరి12( ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండల కేంద్రంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి యాదగిరి, జనరల్ సెక్రెటరీ పరిశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మెడిటేషం, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, గోరేటి సుధాకర్, శంకర్ యాదవ్, రజినీకాంత్, రమేష్, మోహన్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామికి శతకళాభిషేకం



**వలిగొండ,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్ర శ్రీ మచ్చ గిరి లక్ష్మణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ గోదాదేవి సన్నిధిలో అష్టోత్తర శతకళాభిషేకం అనగా 108 కళాశాలతో సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి ఘనంగా మంగళ స్నానాలు సమర్పించి కళ్యాణా నికి ముస్తాబు చేసి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమము లో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి సల్వా మోహన్ బాబు, ధర్మకర్త బండి రవి,అర్చకులు సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల సమక్షంలో ఎమ్మెల్యేల గొడవ



**కరీంనగర్ జిల్లా,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశం రసాభా సగా మారింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్,బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది.అది కాస్త ముదరడంతో ఇరువురు పరస్పరం తోసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోయి సమావేశాన్ని గందరగోళంగా మార్చారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడు తుండగా.. అసలు మీరు ఏపార్టీ అని కౌశిక్ రెడ్డి నిలదీయడంతో గొడవ మొదలైంది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ బాబు సమక్షంలోనే వాగ్వాదం జరుగడం హాట్ టాపిక్‌గా మారింది.అనంతరం బయటకు వచ్చి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.నిధుల వివరాలు అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు.హుజూరాబాద్ నియోజకవర్గంలో 50 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. వెంటనే మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 18,500 కుటుంబాలకు దళితబంధు ఇచ్చినట్లు గుర్తుచేశారు.తక్షణమే రెండో విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నేతలు బెదిరిస్తే భయపడే వారు ఇక్కడ ఎవరూ లేరని అన్నారు.తాము రైతుల పక్షాన నిలబడతామని అన్నారు.

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే క్రీడలపై అవగాహన కల్పించాలి

### - ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుఢ్యం సమకూరడంతో పాటు మానసికోలాసం లభిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మహేష్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, బి. వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ విభూతి నారాయణ నక్క రాములు, సుమిత్ర యాదగిరి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**వనపర్తి జనవరి 12(ప్రజాక్షేత్రం):**



వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ, జయంతి వేడుకలను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద చౌరస్తాలో ఉన్న వివేకానందుడి విగ్ర హానికి వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో ఒక రోజు ముందు నుంచే స్వామీజీ విగ్రహానికి రంగులు వేసి చౌరస్తా అంతట ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా వివేకానంద కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గౌరెడ్డి కోటీశ్వర్ రెడ్డి, గట్టుమీది భాను ప్రసాద్ ల సారధ్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేగారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ బాలయోగి ఉమేష్ నాథ్ మహారాజ్ లు (మధ్య ప్రదేశ్) హాజరై వివేకానందుడి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అనంతరం ఆయన జీవిత విశేషాలను గుర్తు చేశారు. నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని దేశాన్ని ప్రగతి పతంలో నడిపే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తైలం శంకర్ ప్రసాద్, చందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి మాజీ జెడ్పి చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, నాయకులు బి.కృష్ణ బోయిళ్ళ పిచ్చయ్య సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పోచా రవీందర్ రెడ్డి పరశురాం, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం నాగరాజు, బోయిళ్ళ రామ్మోహన్, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లిలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహణ

**చేవెళ్ల,జనవరి12, (ప్రజాక్షేత్రం):**



స్వామి వివేకానంద బోధనలుసదా అనుసరణీయమని,వారి జీవిత చరిత్ర యువ శక్తికి ప్రేరణ అని రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్ట ర్ కేసారం నరేందర్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో మెలగాలని అన్నారు. యువశక్తి అనునది అనుశక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగ స్వామ్యా న్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భార తీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభా వుడని కొనియాడారు. నేటి యువత ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామయువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహణ



**మునుగోడు,జనవరి 12(ప్రజాక్షేత్రం):**

మునుగోడుమండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చ పోతుల శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.అనునిత్యం గ్రామ ప్రజల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న మునుగోడు గ్రామపంచాయతీ కార్మికుల కు సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యవసర సరుకులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్వాయి చెన్నరెడ్డి,ఆర్యవైశ్య సంఘ మండలాధ్యక్షులు ఎడవల్లి సురేష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిమల్ల వెంకట్,రేవెల్లి మల్లేష్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సిఐటియు పట్టణ శాఖ కార్యదర్శి యాసరాణి శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ తేది వరకు కార్మికుల పోరాటం వాయిదా



**ఏలేశ్వరం,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**


ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల కార్మికుల పోరాటం ఆదివారానికి 59వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథులుగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషుబాబ్జి,చెక్కల రాజ్ కుమారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సుమారుగా రెండు నెలల పాటు పోరాడుతున్న ప్రభుత్వం మరియు యాజమాన్యం లో ఎటువంటి స్పందన లేదని అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని వారికి అండగా సిఐటియు ఉంటుందని,పండుగ నాలుగు రోజులు ఈ పోరా టాన్ని 18వ తేదీ వరకు వాయిదా వేయడం జరిగిందని, యాజ మాన్యం స్పందించకుంటే ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తా మని, ఒకపక్క కార్మికులు రోడ్డు మీద పడుతున్న మా చంద్రన్న కు, డిప్యూటీ సీఎంలకు స్థానిక ఎమ్మెల్యేలకు,కార్మికుల ఆవేదన అర్థం కాకపోవడం అన్యాయమని అన్నారు. ఒకపక్క కొత్త పరి శ్రమలంటూ, ఉన్న పరిశ్రమలు మూసేస్తే అన్యాయం అని ప్రశ్ని స్తే సమాధానం లేదని కార్మికులకు న్యాయం చేయమని అడిగిన వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరించడం సరికాదని బెదిరింపులు,కేసులతో ఉద్యమాలను ఆపలేరని కార్మికులకు న్యాయం చేసే వరకు ఈ పోరాటం విరమించేది లేదని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, కార్మికులు లోవరాజు, వీరబాబు, ధర్మజీ, రామదుర్గ, దుర్గప్రసాద్,భాగ్యలక్ష్మి, పాపారత్నం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

## - అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం.

**వికారాబాద్, జనవరి 12 ( ప్రజాక్షేత్రం ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ అది వారం క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు.రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు.భూభారతి(ధరణి )పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు.ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు.సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు.2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు.లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి




ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు.విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు.ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 163వస్వామివివేకానందజయంతి

## - యజ్ఞ ఫౌండేషన్ డైరెక్టర్లు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ఉజ్వల్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 ( ప్రజాక్షేత్రం):**

జాతీయ యువజనోత్సవం, 163 వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని గ్రంథాలయం దగ్గర ఉన్న స్వామి వివేకానంద స్టాచ్యుకి బిజెపి ధార్మిక సెల్ ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన మీడియాతో మాట్లాడుతూ యువత ఇనుప కండరాలు, కునరాలు కలిగిన యువత దేశ సేవలో పాలుపంచుకోవాలని, దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని కాపాడాలని, యువత సేవ భావాలతో కలిగి ఉండి సమాజానికి తమ వంతు సేవ చేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధార్మిక్ సెల్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, యజ్ఞ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్వల్, ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి , జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, పెద్దింటి నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్,యాదగిరి, రాములు పాల్గొన్నారు.




# స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

- తాండూరులో ఘనంగా జయంతి ఉత్సవాలు
- 162 మంది వివేకానంద వేషాధారణలో విద్యార్థులు
- నివాళులు అర్పించిన నాయకులు, సంఘాల ప్రతినిధులు



**తాండూరు, జనవరి 12(ప్రజాక్షేత్రం)**

అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రధాత అని తాండూరుకు చెందిన పలువురు కొనియాడారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను నిర్వహించారు. తాండూరు పట్టణం శాంత్ మహాల్ చౌరస్తా సమీపంలో ఉన్న స్వామివివేకానంద విగ్రహానికి తాండూరు ప్రముఖులు, నాయకులు, సంఘాల ప్రతినిధులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యం లో పట్ట ణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఇందిరా చౌరస్తా, వినాయక చౌరస్తా మీదుగా రన్ ఫర్ యూత్ అనే కార్యక్రమం నిర్వహిం చారు.పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన 162 మంది విద్యార్థులు స్వామి వివేకా నంద వేషాధారణలో స్కూల్ నుంచి వివేకానంద విగ్రహం వద్దకు ర్యాలీగా తరలివచ్చారు. విద్యార్థుల వేషాధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, వివేక్ సేవా సమితి సభ్యులు, బీసీ సంఘం సంఘం నాయకులు, పలు వురు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా నడుచు కోవాల న్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన వివేకానంద దేశానికి, యువతకు స్ఫూర్తి దాయకుడని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, హిందూ ధార్మిక పరిషత్ నాయకులు బస్వరాజు, కేవీసీఎస్ ప్రిన్సిపల్ ప్రశాంత్, టీచర్లు, వివిధ సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు



**నాంపల్లి, జనవరి 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిఫ్ట ఫండ్ ను చేనేత కార్మికులు ఒక వరంలాగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి చేనేత కార్మికులకు చేనేత భీమా మరియు త్రిఫ్ట ఫండ్ ను ఏర్పాటు చేసి చేనేత కార్మికుల బతుకులు మార్పులు తీసుకురావడం జరిగింది. అందుకు కృతజ్ఞత భావంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అందులో భాగంగా చేనేత కార్మికులు ఎంతో ఆనందంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిఫ్ట్ ఫండ్ మరియు చేనేత భీమా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగెపు గణేష్ ,పిల్లలమర్రి రంగయ్య, గుర్రం బిక్షమయ్య,గుర్రం శ్రీరాములు, గుర్రం భరతయ్య గుర్రం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు రుద్ర వెంకటేశ్వర్లు, సంగెపు లక్ష్మణ్ తిరందాస్ వెంకటేష్, సంగెపు మల్లేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లిలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం వేడుకలు



**చేవెళ్ల,జనవరి12(ప్రజాక్షేత్రం):**

స్వామి వివేకానంద బోధనలు సదా అనుసరణీయమని,వారి జీవిత చరిత్ర యువశక్తికి ప్రేరణ అని రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో మెలగాలని అన్నారు. యువశక్తి అనునది అనుశక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని కొనియాడారు.నేటి యువత ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహణ



**వలిగొండ,జనవరి 12 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో గ్రామంలోని ఆడపడుచులందరికీ సంక్రాంతి ముగ్గులు పోటీలను ఘనంగా నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎలిమినేటి జంగారెడ్డి చేతుల మీదగా మొదటి బహుమతి శ్రావణికి రూ.2016, ద్వితీయ బహుమతి మనిషాకి రూ .1016 రూపాయలు అందజేయడం జరిగింది. ఎలిమినేటి జంగారెడ్డి లలిత ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి చేతుల మీదగా మూడు నుంచి ఆరు బహుమతుల వరకు ఒక్కొక్క విజేతకు ఒక చీర,ఒక టిఫిన్ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు,ఏజేఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన టిఆర్ ఫౌండేషన్ అధినేత

**చండూర్,జనవరి 12(ప్రజాక్షేత్రం):**



చండూర్ మండల పరిది లోని పుల్లెంల గ్రామంలో సంక్రాం తి సందర్భంగా టిఆర్ ఫౌండేషన్ సహ కారంతో ఆదివారం రోజు క్రికెట్ టోర్నమెంట్ ను ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ... గ్రామంలోని యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు .ఈ కార్య క్రమంలో గ్రామ యువకులు పిన్నింటి నరేందర్ రెడ్డి,పిన్నింటి వెంకట్ రెడ్డి,చెరుకు శివ గౌడ్ ,పేసర్ల హరీష్, ఇరిగి శివ,ఉయ్యాల సత్యనారాయణ, ముక్కా ముల రాజు , బొడ్డుపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అరాచకాలు కాదు

- అక్రమ అరెస్టులను ఖండించిన కూచుమల్ల సుధాకర్



వలిగొండ,జనవరి 12 (ప్రజాక్షేత్రం):

భువనగిరి పట్టణంలో నిరసన కార్యక్రమం లో వలిగొండ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కూచి మల్ల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మీరు మీ భువనగిరి ప్రజలకు ఏం చెబుతున్నారు ఈ రౌడీ రాజకీయాన్ని ప్రోత్సహిస్తున్నారా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి రండ, పేగులు మెడకు వేసుకుంటా ఇదేనా మీరు మాట్లాడిన మాటలు ముఖ్యమంత్రి మాటలేనా ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడొచ్చా?మేము మాట్లాడితే తప్పు అవును మాది తప్పే అయితే మీరు చేసింది ఏంది ప్రజా స్వామ్యంలో ఉన్నారు కదా ప్రజాస్వామ్యంలో గెలిచిన ఎమ్మెల్యేవు కదా మీరు భారత రాజ్యాంగం ప్రకారం వాళ్లను శిక్షించే అధికారం మీ దగ్గర ఉంది కదా, అది చేయకుండా మీరు దాడులకు ఊసేగోల్పుతున్నారంటే భువనగిరి ప్రజలుకు ఏ విధమైన మెసేజ్ ఇస్తున్నారు. భారత రాజ్యాంగం మీద మీకు ఏ విధమైన అవగాహన ఉందో దీని బట్టి అర్థమవుతుంది.అది చేయకుండా దాడికి పాల్పడ్డ దుండిగలను మీ పార్టీ కార్యాలయంలో పెట్టి పోలీసు పహార పెట్టినప్పుడే మీ రాజకీయం తెలుస్తోంది. హామీలు అమలు చేస్తానని చెప్పి ఇప్పుడు రోజుకో డ్రైవర్షన్ పాలిటిక్స్ చేసుకుంటూ మాయ మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు ప్రజలు బుద్ధిచెప్పే రోజుదగ్గర్లోనేఉన్నాయని అన్నారు.

## రాజుగారి దొంగలు వచేస్తున్నారు




విశాఖపట్నం, జనవరి 12(ప్రజాక్షేత్రం):

హీటాసో ఫిల్మ్ కంపెనీ బ్యానర్ పై..లిఖిత నడిమింటి సమర్పణలో నడిమింటి బంగారునాయుడు నిర్మించినరాజు గారి దొంగలు చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేసింది. లోహిత్ కళ్యాణ్, రాజేష్ కొంచాడ, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టివి రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్ర ధారులుగా తెర కెక్కించిన మంచి ఎంటర్టైనర్ సినిమా రాజుగారి దొంగలు సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని చిత్ర దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో కోరారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా సినిమా టీం ఆదివారం నగరంలోని దొండపర్తి ద్వారక ఇన్ హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో డబ్బు యొక్క ప్రాధాన్యత తెలుపుతూ, నలుగురు స్నేహితుల మధ్య డబ్బు విషయంలో జరిగే పలు సంఘటనలతో సూరాడ బ్రహ్మ అజయ్, సుమంత్ పల్లటి రచించగా నడిమింటి బంగారు నాయుడు దీన్ని నిర్మించా రన్నారు. విశాఖ పరిసర ప్రాంతాల్లోనే, విశాఖ వాసులతోనే సుమారు ఒకటిన్నర సంవత్సరం శ్రమించి ఈ చిత్ర నిర్మించా మన్నారు. ఈ చిత్రంలోని గేయ రచయిత భాస్కర్ భట్ల రచించిన పైసలేరా... పైసలేరా అనే పాటను సంక్రాంతి సందర్భంగా ఈ రోజు విడుదల చేశా మన్నారు. ఈ పాటకు ప్రజల నుంచి మంచి రెస్పాండ్ వచ్చిందన్నారు. అలాగే త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించి దీన్ని మంచి విజయ వంతం చేయాలని కోరుతున్నా మన్నారు.

### బొమ్మన 'బుట్టబొమ్మ' ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు




విశాఖపట్నం,జనవరి 12(ప్రజాక్షేత్రం):

మద్దిలపాలెం సమీపంలో ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం ఎదుట ఇటీవల ప్రారంభించిన బొమ్మన వారి బుట్టబొమ్మ శారీ స్టోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గంగిరెద్దుల ఆశీర్వచనాలు పొంది, సంప్రదాయ బద్ధంగా వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మన వస్త్ర సంస్థ అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారంలో సుధీర్ఘ కాలంగా తెలుగు ప్రజల మన్ననలు పొందడం ఆనంద దాయకంగా ఉందన్నారు. ప్రతిఏటా సంక్రాంతి సంబరాలు షోరూం ప్రాంగణంలో నిర్వహించటం ఆనవాయితీ అన్నారు.బొమ్మన సునీత మాట్లాడుతూ మహిళలు మెచ్చే శారీ కలెక్షన్ లు బుట్ట బొమ్మ శారీ స్టోర్ లో అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో బొమ్మన మణిరాజ్ మాట్లాడుతూ... తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంప్రదాయ చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతను ఇస్తూ తమ వ్యాపారం కొనసాగిస్తున్నా మన్నారు.బొమ్మన యువరాజ్ మాట్లాడుతూ విశాఖలో 4 దశాబ్దాలుగా బొమ్మన షోరూంల శాఖలను ప్రజలు ఆదరిస్తున్నారని, నాణ్యతతో కూడిన నమ్మకమైన వ్యాపారాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం కష్టమర్లకు సంప్రదాయ పిండివంటకాలను అందజేశారు.

### పల్లు శుభకార్యంలో పాల్గొని

## ఆశీర్వదించిన వడ్ల నందు

వికారాబాద్, జనవరి 12 (ప్రజాక్షేత్రం):



బంట్వారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కోలెల్లి నర్సిములు గారి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు వడ్ల నందుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, రమేష్, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్ నాయకులు ప్రభుకుమార్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలతో జీవనం సాగించాలి

- సంస్కృతి, సంప్రదాయాల మేళవింపు మకర సంక్రాంతి
- బ్రహ్మకుమారీస్ సంక్రాంతి వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ బాగ్చీ



సీతమ్మధార, జనవరి12(ప్రజాక్షేత్రం):

సమాజంలో ప్రతి ఒక్కరూ ఉన్నతమైన ఆశయాలతో జీవనం సాగించాలని, అందుకు ఆధ్యాత్మికత భక్తిభావంతో ముందుకు సాగాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి పేర్కొన్నారు.ఈ మేరకు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం ఏపీఎస్ఈబీ పార్కు సమావేశ మందిరంలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా నిర్వహించిన ఆధ్యాత్మిక,సాంస్కృతిక సంబరాల్లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ దేవుడు, రాక్షసుడు ఇద్దరు ఉంటారని, అలాగే మనస్సులో మంచి,చెడు ఉంటాయని కాబట్టి మంచి మనస్సుతో మంచి పనులు చేసి ప్రతి ఒక్కరూ దేవున్ని గెలిపించి రాక్షసుడిని ఓడించాలన్నారు. అలాగే మకరసంక్రాంతి పేర్లు వేరైనప్పటికీ దేశ వ్యాప్తంగా ప్రజలంతా సంప్రదాయబద్ధంగా చేసుకునే పెద్ద పండగగా అభివర్ణించారు. సమిష్టి కృషి ఎన్నో సత్ఫలితాలను ఇస్తుందన్నారు. సామాజిక చైతన్యంలో నాల్గో స్తంబంగా నిలిచిన మీడియా కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులు సమాజాన్ని జాగృతం చేస్తూ నిరంతరం దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.సైబర్ క్రైమ్,మత్తు పదార్థాలపై యువత,సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగిచేందుకు జర్నలిస్టులు ముందుకు రావాలని పోలీస్ కమిషనర్ కోరారు.సింహచలం దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ.... ఏళ్ల తరబడి జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశామని,జర్నలిస్టుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేశామన్నారు. అక్రిడిటేషన్ల విషయంలో,ఇళ్ళు,ఇళ్ల స్థలాలు,ఆరోగ్య భద్రత, పిల్లల చదువుల విషయంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటానని తెలిపారు.విశాఖకు నిఖార్సయిన డైనమిక్ అధికారి పోలీస్ కమిషనర్ గా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ప్రముఖ సినీ నటుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం సంతోషంగా ఉందన్నారు.అందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈశ్వరీయ బ్రహ్మకుమారి సేవాకేంద్రం ప్రతినిధి బికె రామేశ్వరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక శక్తి ద్వారా ప్రపంచ శాంతి నెలకొల్పవచ్చన్నారు.ఉత్తమ అభ్యాసాలు,మంచి భావాల సంగమం ద్వారా మాత్రమే ప్రపంచం మారుతుందన్నారు. ఆధ్యాత్మికత వల్ల మనిషి వ్యక్తిత్వం, పరివర్తన పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సీనియర్ జర్నలిస్టు,స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ అధినేత నాగరాజు పట్నాయక్ నేతృత్వంలో కళాకారులు చేసిన బెంగాల్, మణిపూరీ, బిహు, తెలుగు జానపద నృత్యాలు అతిధులను,ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ అంతర్జాతీయ కళాకారిణి ఆర్ హర్షిత టీనా, యోగ మాస్టర్ రమేష్, టెలిఫిలిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాణిభూషణ్ లను అతిధులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఈబీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ సింహాద్రిరాజు,వైస్ చైర్మన్ కే రామారావు,మహిళా ప్రతినిధులు సావిత్రి,ఉదయ తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య స్ఫూర్తి ప్రదాత మన వివేకానంద స్వామి-బి.జె.పి నాంపల్లి

నాంపల్లి, జనవరి12(ప్రజాక్షేత్రం:




స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బిజెపి నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి మండలం కేంద్రంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించడం జరిగింది.ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా గారు మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో, యువశక్తి ని చైతన్యపరచడం లో వివేకానందుని కృషి అమూల్యం,అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు.వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం యువత,విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూందని అన్నారు. భారతీయ తత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా,వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా యువత,విద్యార్థులు పని చేయాలని,అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ గిరిబాబు, బి జె వై ఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓ బి సి మోర్చ అధ్యక్షులు పంగ ఈశ్వర్,పొలగోని శ్రీకాంత్,మారుపాకుల శివ గౌడ్,తిప్పని శ్రీధర్ రెడ్డి, పొలగొని నాగరాజు, సీతారాం నాయక్, ఓం ప్రకాశ్,జడ ఏసు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి నూతన అధ్యక్షుడిగా అత్తిలి అనంతరెడ్డి

చేవెళ్ల, జనవరి 12(ప్రజాక్షేత్రం):



భారతీయ జనతా పార్టీ మండల శాఖ నూతన అధ్యక్షుడిగా అత్తిలి అనంతరెడ్డి. చేవెళ్ల మండలంలోని చేవెళ్ల గ్రామానికి చెందిన యువ నాయకుడు నూతనంగా రాష్ట్ర బిజెపి పార్టీ ఎన్నుకున్నారు. గతంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షునిగా ఎనలేని సేవలు చేసి బిజెపి పార్టీని బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. చిన్న కార్యకర్త నుంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు రాష్ట్ర నాయకులు ఎంతో కష్టపడితే తప్ప ఇటువంటి ఫలితాలు దక్కవు. తన కష్టానికి గుర్తింపు గానీ మండల అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా రాష్ట్ర నాయకులు కేంద్ర మంత్రి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అత్తిలి అనంతరెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో బిజెపి పార్టీని గ్రామస్థాయి నుండి మండల జిల్లా రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బిజెపి అధికారంలో వచ్చేవరకు కృషి చేస్తానని అన్నారు. కష్టపడిన కార్యకర్తకు ఎప్పటికైనా గుర్తింపు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి ఆదర్శం



- దామర్ చడ్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు.
- నివాళులర్పించిన గ్రామ యువకులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి12 (ప్రజాక్షేత్రం):

స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని గ్రామ యువకులు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవన్ని పురస్కరించుకొని బషీరాబాద్ మండల పరిధిలోని దామర్ చెడ్ గ్రామంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మానీయుడు స్వామి వివేకానంద అని ఆయన సేవలను కొనియాడారు. నేటి యువతరం చెడు అలవాట్లకు లోను కాకుండా, సన్మార్గంలో నడుచుకోవాలని వార సూచించారు. గుట్కా, సిగరెట్, మత్తు పానీయాలు వంటి చెడు వేసినాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు శామ్, అనిల్, సిద్ధూ, శారుఫ్, వెంకటేష్, నాగేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

## చేసిన బిజెపి నాయకులు



నిజామాబాద్, జనవరి 12(ప్రజాక్షేత్రం):

మాక్లూర్ మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లభపూర్ బూత్ అధ్యక్షులు సచిన్,సంజీవ్,మహేష్,సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తల్లి సాక్షిగా దండుకో, దోచుకో,వాడుకో: పంపాన ఆనందరావు



విశాఖపట్నం,జనవరి 12(ప్రజాక్షేత్రం):

విశాఖపట్నం మద్దిలపాలెం తెలుగుతల్లి పాదాల చెంత పుష్పాలను సమర్పిస్తూ పంపాన ఆనందరావు మాట్లాడుతూగత కొన్ని సంవత్సారాలుగా తెలుగు భాష రక్షణ అనే ముసుగులో తెలుగు భాష పరిరక్షణ, తెలుగు వెలుగని, ప్రజా ఉద్యమాలని, తెలుగు తల్లిని అడ్డం పెట్టుకొని, తెలుగు భాషాభిమానులను, సాహిత్య, రచనావారులను, కవులను, ఆకర్షించి, వారి వారి ఆర్థిక స్తితులు గుర్తించి, తెలుసుకొని, వారి నుండి ఏదో విధంగా ధన రూపేనా, వస్తు రూపేనా విరాళాలు స్వీకరించి, తెలుగు అనే ముసుగులో పబ్బం గడుపుకుంటున్నారు. ఎందరో ఇలాంటి వారు తెలుగు రక్షణ ఉద్యమం ఉచ్చులో ఎరా వేసి వారి నుండి ఆర్థికంగా దోచుకుంటూ, తెలుగుభాష రక్షణ ఉద్యమాల, దీక్షల పేరులో కల్లబొల్లి కబుర్లతో మాటల మంత్రాలతో మాయ జాలం చేస్తున్నారు. మీకందరికి చేతువెత్తి నమస్కరిస్తూ, దయచేసి తెలుగు భాషాభిమానులు కాని, సాహిత్యకళాకారులు కాని, ఇటు భాష ఉద్యమాలు, రక్షణలంటూ విరాళాలు దండుకొనే దగా దండు దోపిడి మాయలో పడకుండా ఉండాలని, మన తెలుగువాళు రక్షణకు, ఎవరికి వారే మన ఇంట్లో మన పిల్లలందరికి తెలుగుని నేర్పించి చదవడం, వ్రాయడం నేర్పించి, మన తెలుగు భాషలో మనమందరము ఇంట్లోనే తెలుగు భాషను ఒక వెలుగులా ప్రకాశించాలని, తెలుగుభాష పరిరక్షణకు మనమంతా కంకణాధార బద్దులమై ఉండాలని, ఉత్తరాంధ్ర జిల్లాలలోని ఉన్న తెలుగు భాషాభిమానులందరిని వేడుకుంటున్నాను. నేటి ఆధునిక యుగంలో మనకున్న ప్రసార మాధ్యమాల ద్వారా, వాట్సప్ ద్వార, ఈ-మెయిల్స్ ద్వార మన బాషను రక్షించుకొనుటకు ప్రభుత్వానికి మన వినతులు పంపించాలని, తెలుగు భాష పరిరక్షకులను, సాహిత్య రచయితలను, కవులను తెలుగు కళామతల్లి బిడ్డలందరికి తెలుగు తల్లి సాక్షి గా మిమ్మలందరిని పేరు పేరున విన్నవించుకుంటున్నట్లుపంపాన ఆనందరావు తెలిపారు.